మళ్లీ ఆగిన గోవాడ గానుగాట

విశాలాంధ్ర-చోడవరం : జనవరి 31, గోవాడ సుగర్స్ లో చెరకు గానుగాటను మరో మారు నిలిపివేశారు. బేగాస్ క్యారేజి చైను తెగిపోవడంతో చెరకు క్రషింగ్ నిలిపివేసినట్లు ఫ్యాక్టరీ అధికారి వర్గాలు వెల్లడించాయి. 2024-25 సీజను ఆలస్యంగా ప్రారంభించి జనవరి 21 నుండి రెగ్యులర్ క్రషింగ్ మొదలు పెట్టారు యాజమాన్యం లోపాలతో ఈ సీజన్లో ఇప్పటి వరకు బేగాస్ నిలవలు లేక 36 గంటలు పైగా క్రషింగ్ నిలిపివేశారు. ఒకే బాయలర్ తో మొదలైన క్రషింగ్ రెండవ బాయిలర్ రన్నింగ్ లో పెట్టారు. ఇప్పటివరకు 10,877 మెట్రిక్ టన్నుల చెరకుగాను గాడినట్లు ఫ్యాక్టరీ వర్గాలు తెలియజేశాయి ఫ్యాక్టరీలో క్రషింగ్ మరమ్మత్తులతో తరచూ నిలిచిపోవడంతో చెరకు రైతులు ఆందోళన చెందుతున్నారు. రోజులు వారాలు తరబడి చెరుకు ఎండలో ఉండిపోవటంతో దిగుబడి పడిపోతున్నది.

ఆకాశాన్నంటుతున్న అప్పులు... రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితి ఏంటి?

- వైసిపి నేతలు... అంబటి రాంబాబు, బొత్స సత్యనారాయణ
- పార్లమెంట్ నియోజకవర్గం సమన్వయ కర్త గా కరణం ధర్మశ్రీ ..
- కశింకోటలో వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

విశాలాంధ్ర-కశింకోట: మేజర్ పంచాయతీ కశింకోట సరోజినీ విల్ల వద్ద వైఎస్ఆర్సిపి పార్లమెంటు నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం శుక్రవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు బూడి ముత్యాల నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముందుగా స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు, శాసనమండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడు నెలల పాలన లోనే సూపర్ సిక్స్ మాట కు విలువ లేకుండా పోయిందన్నారు. ఈ తక్కువ సమయంలోనే ఆరు లక్షల 40 వేల కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారున్నారు. ఐదు సంవత్సరాలలో మేము 3 లక్షల కోట్లు అప్పు చేసామని వీరు ఈ ఏడు నెలల కాలంలో నే అంతకుమించి చేశారని సంక్షేమ పథకాలకు అడ్రస్ ఏ లేదన్నారు. కేవలం పింఛన్లు ఒక వెయ్యి రూపాయలు పెంచ డం, మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఇప్పటికీ ఒక సిలిండర్ మాత్రమే ఇచ్చారని మాట నిలబెట్టుకోవడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదన్నారు. మన నేత జగన్మోహన్ రెడ్డి వచ్చే నెల నుండి నెలకు ఒక నియోజకవర్గం చొప్పున ఏడు నియోజకవర్గాల్లోను పర్యటిస్తారు అన్నారు. పార్టీ పటిష్టతకు మనమంతా కృషి చేయాలని దానికి సారధ్యం ప్రతి ఒక్కరు వహించాలి అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, అనకాపల్లి నియోజవర్గ సమన్వయకర్త భరత్ కుమార్, మాజీ మంత్రి అమర్నాథ్,మాజీ శాసనసభ్యులు కంబాల జోగులు, అధీప్ రాజ్, బొడ్డేడ ప్రసాద్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లి బాబు, ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్యనాయుడు, జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు,పార్టీ పట్టణ అధ్యక్షుడు మంధపాటి జానకిరామరాజు, యువజన అధ్యక్షుడు జాజుల రమేష్, గొల్లవిల్లి శ్రీనివాసరావు, కరక స్వామి నాయుడు, కరక శేషు, నీటి పల్లి దివాకర్, గొంతిని శివ బాబు,ఎంపీటీసీలు, మార్కెట్ కమిటీ మెంబర్ నీటిపల్లి లక్ష్మి, శోభ, జడ్పిటిసిలు, సర్పంచులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాలు బలోపేతం చేయండి

డిఆర్‌డిఏ పిడి సత్య దేవి

విశాలాంధ్ర-యస్. రాయవరం : గ్రామాల్లోని స్వయం సహాయక సంఘాల ను బోలోపేతం చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్య దేవి సూచించారు. శుక్రవారం మండల కేంద్రం ఎస్ రాయవరం వెలుగు కార్యాలయంలో నక్కపల్లి, ఎస్. రాయవరం, పాయకరావుపేట మండలాల కు చెందిన వెలుగు సిబ్బంది తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. మహిళలు స్వయంగా అభివృద్ధి చెందే విధంగా అవగాహన పరచాలని అన్నారు శ్రీనిధి వసూలు సిఐఎఫ్ ఉన్నతి వసూలుపై దృష్టి సారించాలన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్, స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ సత్యవేణి, ఏపీఎం లో శివప్రసాద్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పరవాడ ఎంపీడీవోపై వేటు

పరవాడ-పరవాడ: ఎంపీడీవో ఎస్‌డీ శ్యామ్‌సుందర్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాల పంపిణీకి సంబంధించి జిల్లా కలెక్టర్ బుధవారం ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సులో పరవాడ ఎంపీడీవో శ్యామ్‌సుందర్ దురుసుగా ప్రవర్తించడంతో పాటు సంబంధం లేని సమాధానాలు చెప్పడాన్ని కలెక్టర్ గుర్తించారు. దీంతో అనుమానం వచ్చి ఎంపీడీవోపై విచారణ జరపాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో రాజ్‌కుమార్, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ పరవాడ ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని విచారించారు. డీఎంహెచ్‌వో సమక్షంలో ఎంపీడీవో శ్యామ్‌సుందర్ నుంచి రక్త నమూనాలను సేకరించారు. అనంతరం ప్రాథమిక నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. ఆ నివేదిక ఆధారంగా ఎంపీడీవోను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీడీవో నుంచి సేకరించిన రక్త నమూనాల నుంచి మద్యం వాసన వస్తున్నట్టు గుర్తించి, విశాఖపట్నంలోని ఆర్‌ఎఫ్ఎస్ ల్యాబ్‌కు పంపారు. అలాగే ఎంపీడీవో శ్యామ్‌సుందర్, మద్యం సేవించి విధులకు హాజరవడమే కాకుండా తమను వేధిస్తుంటారని మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది చెబుతున్నారు. మహిళలు అని కూడా చూడకుండా దుర్భాషలాడుతుంటారని తెలిసింది. చివరకు ఇతను సస్పెన్షన్ కావడంతో కార్యాలయ సిబ్బంది కాస్త ఊపిరి పీల్చుకున్నారు. ..

విస్తరాకులో భోజనం ఆరోగ్యానికి శ్రేష్ఠం

ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి ఇందల వెంకటరమణ

విశాలాంధ్ర-సబ్బవరం: పకృతి ప్రసాదించిన విస్తరాకులలో భోజనము,ఆల్పాహారం,ప్రసాదం వంటి తిను బండారాలు భుజిస్తే శ్రేష్టమని ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ప్రధాన కార్యదర్శి ఇందల వెంకటరమణ అన్నారు. మండలంలోని జీవీఎంసీ పరిధిలోని 88వ వార్డు నంగినారపాడు గ్రామంలో శుక్రవారం కార్తీక్ నేచురల్ లీవ్ ఎంటర్ప్రైజెస్ వ్యాపార సంస్థను నంగినారపాడు కు చెందిన భగాది రవి,ప్రమీల స్వయం ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్నవ్యాపారాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఆధునిక టెక్నాలజీ తో తయారు చేసిన పేపర్, ప్లాస్టిక్ ప్లేట్ల లో భుజంచడం వలన రసాయనాలు,క్రిమిసంహారక మందుల ప్రభావంతో మానవుడు తినే ఆహారం సైతం కలుషితం అవు తుందని, ఈ తరుణంలో ప్రకృతి ప్రసాదించిన విస్తరా కులతో భోజనము, అల్పాహారం మరియు దేవుడు ప్రసాదం లాంటివి భుజిస్తే ఆరోగ్యానికి ఎంతో శ్రేష్టమని ఆయన స్పష్టం చేశారు. ఈ రోజుల్లో మానవు డు అనేక ఆధునిక టెక్నాలజీని అభి వృద్ధి చేసుకొని పేపర్ ప్లేట్లు, ప్లాస్టిక్ పేట్ల లో భోజనాలు చేస్తున్నారని ఇది ఆరోగ్యానికి హానికరం అన్నారు. ప్రతి ఒక్కరూ పకృతి వరంగా లభించిన విస్తరాకుల్లో భోజనం చేయాలని, తిను బండారాలన్నీ భుజించాలని కోరారు. ఈ కార్యక్రమం లో జనసేన నేతలు కె. ఎర్నిబాబు, బొడ్డపల్లి శ్రీనివాసరావు, బలిరెడ్డి శ్రీనివాసరావు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెంలో ఉపాధి హామీ నిధులతో రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-మాకవరపాలెం : మాకవరపాలెం లో ఉపాధి హామీ పథకం నిధులతో రామాలయం వీధి డ్రైన్లు మరియు సిమెంట్ రోడ్లకు 25 లక్షలు రూపాయలు కొత్తవీధిలో డ్రైన్స్ కి 15 లక్షల రూపాయలు హరిజనులు మరియు వైశ్యుల స్మశాన వాటిక లకు ఒక్కొక్క దానికి 10 లక్షలు చొప్పున 20 లక్షలతో పనులు ప్రారంభించినట్టు మాజీ జడ్పిటిసి రుత్తల శేషకుమార్ ఉప సర్పంచ్ లాలం రాము తెలిపారు. శేషకుమార్ మాట్లాడుతూ మాకవరపాలెం గ్రామాభి వృద్ధికి అయ్యన్నపాత్రుడు అధికంగా నిధులు మంజూరుచేస్తానని హామీ ఇచ్చారని స్పీకర్ అయ్యన్న పాత్రుడు సూచనల మేరకు రామాలయ వీధిలో డ్రైన్స్ నిమిత్తము 15 లక్షల రూపాయలు మంజూరు కొరకు ఇప్పటికే ప్రతిపాదనలు పంపించామని అన్నారు. పంచాయితీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అయ్యన్నపాత్రుడు గారు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఉప సర్పంచ్ లాలం రాము మాట్లాడుతూ దీనిలో భాగంగా రామాలయ వీధిలో రూ.10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వర అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ప్రభుత్వ ఆదేశాల మేరకు వాసవి క్లబ్ సబ్బవరం రూరల్, వాసవి కపిల్స్, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో సబ్బవరం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరికీ కలగాలని కోరారు. ఆర్య వైశ్య లకు తమ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే పంచకర్ల ను ఆర్యవైశ్య సంఘం సభ్యులు దుస్సలువా తో కప్పి మెమంటో అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో సబ్బవరం సర్పంచ్ దెద్దం ప్రసాదరావు, టీడీపీ మండల అధ్యక్షులు మిడతాడ మహాలక్ష్మి నాయుడు,సీనియర్ జనసేన నాయకులు బలిరెడ్డి అప్పారావు, ఇందల వెంకట రమణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు కర్రి కనకరాజు, బంతికోళ్ల పద్మ ,అనకాపల్లి జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొప్పాక శేషు ,సబ్బవరం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ దంగేటి సంతోష్ గుప్తా, మామిడి శంకర్రావు, కర్రి నరసింగరావు, సెక్రెటరీ దంగేటి సన్యాసిరావు, ట్రెజరర్ నున్న సతీష్ , కపుల్స్ ప్రెసిడెంట్ పెన్నం వెంకటేష్ , పెన్నం రామకృష్ణ , బండారు వెంకట నాగ రామారావు , ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ పెనం సతీష్ కుమార్ , బండారు శ్రీనివాస్ , వెంకటేష్, ప్రకాష్,శరత్ బాబు, దంగేటి విజయ్ కుమార్, ఆర్యవైశ్య ముఖ్య నాయకులు మరియు మండలఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బ్రాండిక్స్ ఉద్యోగులకు పనివేళలా పెంపు

నిర్ణయాన్ని విరమించుకోవాలి - ఏఐటీయుసి

విశాలాంధ్ర-అనకాపల్లి: బ్యాండెక్స్ ఉద్యోగులకు అదనంగా అరగంట పనివేళలు పెంచుతూ యాజమాన్యం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే నిర్మించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు డిమాండ్ చేశారు. స్థానిక కోడిగంటి గోవిందరావు భవన్ ఏఐటియుసి జిల్లా కార్యాల యంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .దూర ప్రాంతాల నుంచి వస్తున్న మహిళ ఉద్యోగుల మీద పనిభారం మోపడం బాధాకరమన్నారు .అరగంట అదనంగా పనిచేయకుంటే ఉద్యోగం నుంచి తొలగిస్తామని, భయాందోళనకు చేయడం సరైన విధానం కాదని కంపెనీలో 8 గంటల పని విధానాన్ని మాత్రమే అమలు చేయాలని అన్నారు. అరగంట పని భారాన్ని మోపడం అంటే కార్మికుల శ్రమ దోపిడీ చేయడమేన్నారు. కాబట్టి తక్షణమే ఈ నిర్ణయాన్ని కంపెనీ యాజ మాన్యం వెనక్కి తీసుకోవాలని లేని ఎడల కలిసి వచ్చిన కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి ఏఐటియుసి శ్రీకారం చుడుతుందని ఆయన హెచ్చరించారు. మహిళ కార్మికుల పట్ల బ్రాండేక్స్ యాజ మాన్యం వ్యవహిస్తున్న తీరు బాగోలేదన్నారు. జిల్లా అధికార యంత్రాగం,ప్రజా ప్రతినిధులు సమస్య పరిష్కరం కోసం కృషీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు కందేపల్లి త్రినాధ్, బొంది బాబ్జి,విత్తనాల పోతురాజు,వీరచారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలలో ఆర్యభట్ట పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -సబ్బవరం: రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో ఆర్యభట్ట పాలి టెక్నిక్ కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో విజేతగా నిలిచారని పాలిటెక్నిక్ కళాశాల సెక్రటరీ సి.హెచ్. మహందాత నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఐపిఎస్జిఎం-2024 పాలిటెక్నిక్ కళాశాలల క్రీడల్లో బాలుర వాలీబాల్ టైటిల్ ను తమ కళాశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారని అన్నారు. అలాగే ఛాంపియన్షిప్ ను సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా తమ కళాశాల విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పి.డి ప్రవీణ్, కళాశాల ప్రిన్సిపాల్ నరేష్, సురేంద్ర,సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు అందించేవారు ఉపాధ్యాయుడు

ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ధర్మారావు

విశాలాంధ్ర-యస్. రాయవరం: ఉత్తమ సేవ అందించేవారు ఉపాధ్యాయుడని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కర్రి ధర్మారావు అన్నారు. మండలంలో పెద ఉప్పలం మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ కుమారస్వామి పదవి విరమణ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ... ఉపాధ్యాయుడు అంకితభావంతో పని చేస్తూ పేరు తెచ్చుకోవడానికి చూస్తాడని అందులో కుమారస్వామి ఒకరిని కొనియాడారు. ఆయన ఉద్యోగ సమయంలో ఒక మెడికల్ సెలవు వాడకుండా పని చేసిన ఘనత ఆయనకే దక్కుతాదని అన్నారు. అనంతరము ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సకురు సత్యనారాయణ , పి ఈ టి కాదంబరి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కాశి, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇదుగురు పోలీసులకు పదవి విరమణ అభినందన

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా పోలీసు విభాగంలో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు , విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీలు ఎం.దేవ ప్రసాద్, ఎల్.మోహన రావు పదవీ విరమణ పొందిన సిసిఎస్ అనకాపల్లి ఎస్సై వి.వి.ఎస్. ప్రసాద్, వి.మాడుగుల పి.ఎస్ ఏఎస్సై జె.వి.ఆర్.ఎన్. సుబ్బరాజు, ఏ.ఆర్. ఎస్సై ఎస్.రాజబాబు, బుచ్చయ్యపేట పి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ జి.శ్రీనివాసరావు (వాలంటరీ రిటైర్మెంట్), 1987 న చింతపల్లి మండలం లోతుగెడ్డ జంక్షన్ వద్ద మావోయిస్టుల మందుపాతర పేలుడు ఘటనలో వీరమరణం పొందిన ఏ.ఆర్.పి.సి కీర్తిశేషులు వై.సురేంద్ర రావు సతీమణి పద్మావతి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీలు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు సుదీర్ఘకాలంగా పోలీసు శాఖలో అంకితభావంతో విశేష సేవలు అందించారని ప్రశంసించారు. క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించడంతోపాటు, ప్రజలకు అహర్నిశలు సేవలు అందించారని పేర్కొన్నారు. పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నదైనా, సమాజ రక్షణ కోసం సేవ చేయడం గొప్ప గౌరవంగా అభివర్ణించారు.పదవీ విరమణ పొందిన అధికారులు సుమారు 35 సంవత్సరాలకు పైగా ఉమ్మడి విశాఖపట్నం జిల్లా , అనకాపల్లి జిల్లాలలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించి, పోలీస్ శాఖకు విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అలాగే, ఏదైనా సహాయం అవసరమైనప్పుడు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ శ్రీ రామ కుమార్, ఇన్స్పెక్టర్లు లక్ష్మణ మూర్తి, బాల సూర్యరావు, లక్ష్మి, రామకృష్ణారావు, మన్మధరావు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రకటన పట్ల ఆర్యవైశ్యుల హర్షం

విశాలాంధ్ర -పాయకరావుపేట: శ్రీ వాసవి కన్యకపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినం ను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ప్రకటన పట్ల ఆర్యవైశ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసవి మాత అమ్మవారిని పట్టణంలోని పాండురంగ స్వామి దేవస్థానం నుండి రామాలయం వరకు ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వి. సత్యనారాయణ, సెక్రటరీ అనంతపల్లి వాసు, ట్రెజరర్ దాసరి ప్రదీప్, వనితా క్లబ్ ప్రెసిడెంట్ శ్రావణి, సెక్రటరీ సుబ్బలక్ష్మి, రాయపూడి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-చోడవరం: చోడవరంలో వేంచేసియున్న శ్రీ కన్యకాపరమేశ్వరి దేవ స్థానంలో ఆత్మార్పణ దినోత్సవాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుండి అమ్మవారి మూలవిరాట్ కు 102 పాలకుండలతో అభిషేకం, పంచామృతాభిషేకం, విశేష కలశాలతో అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు వాసవి మహిళా మండలి వారిచే 102 జ్యోతిలతో శ్రీ చక్ర పూజ మరియు తిరువీధి ఉత్సవం, ఏడున్నరకు పల్లకి సేవ, ఊంజల్ సేవ నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు, చైర్మన్ కలగర్ల శేషగిరిరావు, అర్చక బృందం మంగళంపల్లి శ్రీకాంత్ శర్మ, డి, సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్, వనితా క్లబ్ ఆర్యవైశ్యులు, భక్తులు మహిళలు అమ్మవారిని దర్శించుకుని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

సంపద కేంద్రాల అభివృద్ధి పై దృష్టిసారించండి

ఎంపీడీవో సత్యనారాయణ

విశాలాంధ్ర-యస్.రాయవరం: ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ కేంద్రాలను అభివృద్ధి పరచాలని ఎంపీడీవో సత్యనారాయణ సూచించారు. శుక్రవారం మండలంలో సైతారు పేట గ్రామంలో సంపద కేంద్రాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. గ్రామంలోని తడి పొడి చెత్త సేకరించి ఈ కేంద్రంలోని నిల్వ చేయడం ద్వారా ఎరువు తయారవుతుందని దాని ద్వారా పంచాయతీకి ఆదాయం వస్తాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రావి రమణబాబు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అసకపల్లి-లంకెలపాలెం రహదారి మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే పంచకర్ల

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అసకపల్లి నుండి లంకెలపాలెం వెళ్లే రోడ్డు మరమ్మతుల పనులను పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మరమ్మత్తు పనుల నాణ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. మరమ్మత్తు పనులలో, నిర్మాణ పనులలో నాణ్యతను తగ్గకుండా ఉండాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రోడ్లు వేయకపోగా కనీసం గుంతలను సైతం పూడ్చలేదని ప్రధాన రహదారులన్నీ చిద్రమయ్యాయని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన 100 రోజుల్లో వీలైనన్ని రోడ్లను నిర్మాణంతోపాటు బాగా పాడైన రోడ్లను మరమ్మతులు చేస్తున్నట్లుగా వివరించారు. అతి త్వరలోనే అంచలంచెలుగా ప్రతి రోడ్డును నూతనంగా నిర్మించడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బలిరెడ్డి అప్పారావు,ఇందల వెంకటరమణ, కర్రి కనకరాజు, బంతి కోళ్ల పద్మ,పిళ్ళా జగన్మోహన్ పాత్రుడు,ఉమ్మడి ఎన్ డి ఎ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మునగపాక గౌరీ పరమేశ్వరుల మహోత్సవం

విశాలాంధ్ర -మునగపాక: మండల కేంద్రమైన మునగ పాకలో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ పెంటకోట ఆదినారాయణ,ఉత్సవ కమిటీ కార్యదర్శి ఆదారి అప్పలనాయుడు,ఉత్సవ కమిటీ కోశాధికారి పొలిమేర కృష్ణ తెలిపారు.వేకువజాము నుంచే గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహిస్తామన్నారని తెలిపారు.సాయంత్రం గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవం సందర్భంగా ఎస్సై ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

నక్కపల్లిలో వాసవి కన్యాకాపరమేశ్వరి మాత ఆత్మార్పణ దినోత్సం

విశాలాంధ్ర-నక్కపల్లి : మండలంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఈ మేరకు పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో వందలాదిమంది భక్తులు నడుమ ఘనంగా నిర్వహించారు ముందుగా పట్టణంలో అమ్మవారి చిత్రపటం పట్టుకొని నగర సంకీర్తన చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కక్కిరాల సురేష్, కొత్త సందీప్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా అధికార దినోత్సవం గా ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నగర సంకీర్తనలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కొత్త భగవాన్, శ్రీనివాసరావు, దుర్గ, నున్న విశ్వేశ్వరరావు, నున్న బాబ్జి, నరసింహామూర్తి ,మన్యం, వాసు ,గణేష్, నున్న సత్తి కొండ, మామిడి తాతాజీ, నున్న గుప్తా, కొత్త సత్యేంద్ర, బాబాజీ ,సింగంశెట్టి నాని ,కిషోర్, నున్న కొండయ్య లతోపాటు పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

రెవిన్యూ డైరీ శ్రీనివాసరావుకు అందచేత



విశాలాంధ్ర-కశింకోట: అనకాపల్లి జిల్లా గ్రామ రెవిన్యూ అధికారులు సంఘం 2025 డైరీని విఆర్‌ఓ జిల్లా సంఘం అధ్యక్షుడు రామకాసు ఆవిష్కరించి శుక్రవారం మండల తహసిల్దార్ ఆడబాల శ్రీనివాసరావుకు అందచేసారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఏటా కూడా రెవెన్యూ డైరీ సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంఘం ఉపాధ్యక్షుడు జోగినాయుడు,జిల్లా నాయకులు వీఆర్వో నారాయణరావు,మండలం నాయకులు విఆర్‌ఓలు పృథ్వి, ప్రసాద్, ఉదయ్ కుమార్, శ్రీనివాసరావు,శివాజీ,నాయుడు బాబు, సత్యనారాయణ తదితరులు పాల్గున్నారు.

నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ధర్మ శ్రీ

విశాలాంధ్ర-అనకాపల్లి: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఅనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిశీల కులు గా నియమితులైన కరణం ధర్మ శ్రీ శుక్రవారం శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట రాష్ట్ర గౌరవ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ, 80 వ వార్డ్ ఇంచార్జ్ కె. ఎం నాయుడు, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి బొడ్డేడ లక్ష్మీనరసింహారావు, మాజీ కౌన్సిలర్ నడిశెట్టి మధు, వాణిజ్య విభాగం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,శ్రీధరాల మనోజ్, ఎన్టీఆర్ హాస్పిటల్ మాజీ డైరెక్టర్ మునురు శ్రీను, సూరంపూడి శ్రీకాంత్ అనకాపల్లి జిల్లా సోషల్ మీడియా, కో కన్వీనర్, రాయవరపు జోగిరాజు, అనకాపల్లి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పెంటకోట అప్పలనాయుడు (సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్), పెంటకోట శ్రీను (కొలగర్ల సంఘం సెక్రెటరీ (బెల్లం మార్కెట్), నూరిశెట్టి సత్యనారాయణ, రాపేటి మహాలక్ష్మి నాయుడు, కాండ్రేగుల తులసిరావు, దాడి నారాయణరావు, కొంకే శ్రీరామ్మూర్తి, పేలా రాజేష్, పిల్ల రాజు, (జిల్లా కార్యదర్శి), కాండ్రేగుల రాము, వైట్ నాయుడు, కాండ్రేగుల శ్యాము తదితరులు ఉన్నారు.

ఇంటి డాక్యుమెంట్లు పోయినవి

ముంజేటి సత్యవతి భర్త వెంకన్న (లేటు) అను నేను అనకాపల్లి జిల్లా, పాయకరావు పేట మండలం, పాయకరావుపేటలోని వీవర్స్ కాలనీలో నివాసం ఉంటున్నాను. నాకు చెందిన సర్వే నెంబర్ 152/3లో గల ఇంటి నెంబర్ 5-96, డాక్యుమెంట్ నెంబర్ 786/2005 ఒరిజినల్ డాక్యుమెంట్లు పాయకరావుపేట బస్టాండ్‌కి వెళుతుండగా తేదీ.28-01-2025న పోగొట్టుకున్నాను. నాఇంటి డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికి ఉంటే 8019398248, 9121594099 ఫోన్ నెంబర్‌కు సమాచారం అందించి, అందజేయగలరు.